# ప్రజాజ్యోతి

## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం । 26 । అక్టోబరు । 2025 పేజీలు 4





రాణాకలాన్ గ్రామ శివారులో ఎలుగుబంటి సంచారం 3

# 48 గంటల్లోనే ధాన్యం డబ్బు

3






# స్వచ్ఛ, శుభ్రతలో ప్రథమస్థానంలో నిలవాలి

2



## అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే పోచారం సీఎంను కలిశారు

### పోచారం తోనే బాన్సువాడ అభివృద్ధి

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)
తెలంగాణలో ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి బాన్సువాడ నియోజకవర్గంలో జరిగిందని, మా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి వల్లే సాధ్యమైందని పోచారం వర్గీయులు తెలిపారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బాన్సువాడలో 2009లో ఓడిపోయి ముఖం చాటేశారని, నియోజవర్గానికి వచ్చి పోచారంపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేదిలేదన్నారు. 2004లో బాన్సువాడకు వచ్చిన బాజిరెడ్డి నియోజకవర్గాన్ని రాయలసీమగా మార్చారని అన్నారు. ప్రభుత్వం మారి అభివృద్ధి పనుల బిల్లులు నిలిచిపోవడంతో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సీఎంని కలిశారని, ఫలితంగా నిలిచిపోయిన రూ. 100 కోట్ల బిల్లులు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ఈ 16 నెలల్లో నియోజకవర్గానికి రోడ్ల అభివృద్ధికి రూ. 150 కోట్ల నిధులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. పోచారం కు ఎలాంటి స్వార్థం లేదని, కేవలం నియోజకవర్గ ప్రజల కోసమే పాటుపడతారన్నారు. తిమ్మాపూర్ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధి ఎమ్మెల్యే పోచారం వల్లే సాధ్యమైందన్నారు. మా నాయకుడు బీఆర్ఎస్ లోనే ఉన్నారని, అభివృద్ధి కోసం మాత్రమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, గురు వినయ్, ఒడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఎజాజ్, ఖాలెక్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమానికి హాజరైన పోచారం, కాసుల

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)
బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ కళ్యాణ మండపంలో ఐసీడీఎస్ ( ఐ సి డి ఎస్) ఆధ్వర్యంలో జరిగిన పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు పాల్గొన్నరు .సి డి పి ఓ సౌభాగ్య , బాన్సువాడ నియోజకవర్గ బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మరియు జుక్కల్ నియోజకవర్గ పిట్లం, నిజాంసాగర్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమైన పౌష్టికాహారం గురించి ప్రతి ఇంటిలో అవగాహన కల్పించడమే పోషణ మాసం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని, ఒక కుటుంబం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకం అని అన్నారుమహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహార ప్రాముఖ్యత ఎంతగానో ఉంటుందని ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణపై అంగన్వాడీ సిబ్బంది అవగాహన కల్పించాలని తెలిపారు గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావి తరాల పిల్లలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యంగా జన్మిస్తారు, అప్పుడు భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు.3

# ఎల్లారెడ్డి మున్సిపాలిటీ స్వచ్ఛ, పరిశుభ్రతలో ప్రథమ స్థానంలో నిలవాలి

### ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



ఎల్లారెడ్డి అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి మున్సిపాలిటీని స్వచ్ఛ పరిశుభ్రతలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలువడానికి తన వంతు కృషి చేస్తానని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించే స్వచ్ఛ యాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పట్టణాన్ని పరిశుభ్రత ఉంచాలని ప్రజలను కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిలిపివేసిన వ్యాపారులను సన్మానించారు. అనంతరం ఎల్లాడి బస్టాండ్లో పరిశుభ్రత సైంటిసన్ కార్యకలాపాలపై తగ్గిన చర్యలు తీసుకోవాలని బాన్సువాడ డిఎం ను ఫోన్ ద్వారా ఆదేశించారు. అదేవిధంగా హైవే నిర్మాణం కారణంగా తొలగించనున్న శివాజీ విగ్రహాన్ని పరిశీలించారు. ఆ విగ్రహాన్ని తగ్గిన ప్రదేశంలో తిరిగి ఏర్పాటు చేస్తామని అవసరమైతే తన సొంత నిధులతో పనులు పూర్తి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విగ్రహ పరిసరాల్లో 15 లక్షల మున్సిపాలిటీ నిధులతో బ్యూటిఫికేషన్ పనులు చేపడతామన్నారు. అనంతరం ప్రయాణికులతో స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయం తెలుసుకొని పరిశుభ్రత పరంగా ఎల్లారెడ్డిని ఉత్తమ మున్సిపాలి తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్లు సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, సాయిలు,సాయిబాబా గౌడ్, గణేష్ నాయక్, నాగేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



గాంధారి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు. శనివారం గాంధారి మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, కొన్ని భవనాలను ఆయన ప్రారంభించారు.గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాభివృద్ధి పట్ల కృషి చేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ప్రజల సహకారం కీలకమని ఎమ్మెల్యే అన్నారు.అంతకుముందు గౌరారం కలాన్ గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల శ్రేయస్సు, పోషణ కోసం అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రతి గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మౌలిక వసతుల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు.తదుపరి సర్వాపూర్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 25. (ప్రజాజ్యోతి)
తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 26,27,తేదీలలో రెండు రోజుల పాటు జరగనున్నాయని తెలిపారు.క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగే మహాసభలలో భాగంగా మొదటి రోజు బహిరంగ సభ,రెండవ రోజు ప్రతినిధుల సభ ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం ఆశాలకు 18000 ఫిక్స్డ్ వేతనం చెల్లిస్తామని, పియఫ్, ఈఎస్ఐ, కల్పిస్తామని, ఏఎన్ఎం, జి ఎన్ ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టులలో డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పిస్తామని లేదా వేయిటేజి మార్కులు నిర్ణయిస్తామని వంటి అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోగ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా,అదనంగా చేయించిన పనులకు డబ్బులు ఇవ్వకుండా,అదనపు పని భారలను మోపుతూ ఆశాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర మహాసభలకు ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులతో పాటు, సీఐటీయు రాష్ట్ర నాయకత్వం హాజరు కానుందని తెలిపారు.మహాసభలలో ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు,చేసిన పోరాటాలు,సాధించిన విజయాలు,భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించుకుంటామని తెలిపారు.26 న జరిగే బహిరంగ సభకు జిల్లాలోని ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజనర్సు ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిరా రాజశ్రీ మమత భాగ్యలక్ష్మి పల్లవి కవిత లలిత గంగమణి విజయ అనిత కృష్ణవేణి నాగమణి మంజుల స్వప్న శారద ప్రమీల మణెమ్మ సుధారాణి లావణ్య శోభ తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల పంపిణీ

భిక్కనూరు అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం మండల విద్యాశాఖ అధికారి రాజగంగారెడ్డి చేతుల మీదుగా, ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ప్రారంభ సమయంలో పుస్తకాలు అందని విద్యార్థులకు పుస్తకాలను అందజేసినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పరిశీలన

భిక్కనూరు అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులను పరిశీలించారు. అదేవిధంగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగాంతంగా చేపట్టాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణ పనులు పూర్తిచేస్తే, దశలవారీగా బిల్లులు అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు గ్రామంలో ఎన్ని ఇండ్ల నిర్మాణం జరిగిందో,ఇంకా ఎన్ని నిర్మాణ పనులు జరగాల్సింది ఉంది అని అడిగి తెలుసుకున్నారు.

# 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు జమ

## -హర్షం వ్యక్తం చేసిన రైతన్నలు .....



**నాగిరెడ్డిపేట్,అక్టోబర్25(ప్రజాజ్యోతి):**

వడ్ల కొనుగోలు కేంద్రాల ద్వారా తూకం వేసి,రైతుల వివరాలను పొందుపరిచినా 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమచేశామని ఏపీఎం రాంనారాయణ గౌడ్ తెలిపారు.నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం తూకం వేసి మాచారెడ్డిలోని రైస్ మిల్ కు పంపించి,రైతుల వివరాలను పొందుపరిచినా 48 గంటల్లోనే దాన్యం విక్రయించిన రైతుల ఖాతాలో డబ్బులు జమ అయినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా శనివారం రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కొనుగోలు కేంద్రం వద్ద టపాసులు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.జిల్లాలోనే 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమకావడంతో అధికారుల పనితీరుపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కొనుగోలు కేంద్రం ద్వారా 11 మంది రైతులకు చెందిన 528.80 క్వింటాళ్ల దాన్యం సేకరించి రైస్ మిల్ కు పంపగా 48 గంటల్లోనే 12లక్షల63వేల 303 రూపాయలను రైతుల ఖాతాలో జమ అయినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకుడు ఐకేపీ సిసి దత్తు దాన్యం ఆరబెట్టడం,17 శాతం కన్నా తక్కువగా తేమ ఉండేటట్టు



రైతులకు అవగాహన కల్పించడంతో ధాన్యాన్ని తూకం లారీలను రైస్ మిల్లులకు పంపించి త్వరిగతిన రైతులను వివరాలను నమోదు చేయడంతో ఇది సాధ్యమైందని సీసీ దత్తును ఏపీఎం రాంనారాయణ గౌడ్,రైతులు అభినందించారు.

**48 గంటల్లో డబ్బులు రావడం సంతోషంగా ఉంది....**

**-దాసరి యాదయ్య,ధర్మారెడ్డి గ్రామా రైతు....**

ధర్మారెడ్డి గ్రామంలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో తన వడ్లు తూకం వేసిన 48 గంటల్లోనే డబ్బులు రావడం సంతోషంగా ఉంది. తాను తూకం వేసిన 29.60 క్వింటాళ్ల వరి ధాన్యం కు రూ.70,714 తన ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు.గతంలో ఎప్పుడు కూడా ఎంత త్వరగ డబ్బులు రాలేవని,ప్రభుత్వానికి,అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ




ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్,25

ఇందల్వాయి మండల కేంద్రంలోని. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం.. పురస్కరించుకొని ఎస్సై సందీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఎస్సై సందీప్ నిర్వహించారు. ఎందరో పోలీస్ సిబ్బంది ప్రగతి అంతర్గత భద్రత కాపాడడానికి నక్సలైట్లు మతపరమైన విభజన శక్తులు ఇతర సవాలను ధైర్యంగా ఎదుర్కొంటూ నేరాలు అరికట్టడం మాదక ద్రవ్యాలు అనిచి వేయడానికి మహిళా భద్రతకు. తమ ప్రాణాలను అర్పించాలని గుర్తు చేశారు వీరి త్యాగాల వల్లనే ఈరోజు దేశం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా చెప్పాలంటే నిజాంబాద్ జిల్లా లో ప్రజల కోసం ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఈనెల చెరగని ముద్ర వేసిందని అన్నారు మండలాలలో సాంఘిక కార్యకలాపాలకు చావుమండలాలలో సాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా. చూడాలని ఎక్కడ ఎలాంటి సంఘటన చోటు చేసుకున్న వెంటనే. పోలీస్ కుటుంబం వారు వేసుకున్న యూనిఫామ్. అందరికీ గర్వకారణమని. వారి యొక్క త్యాగాల. వల్ల నేడు మనం గర్వంగా బతుకుతున్నామని కొనియాడారు. ఈ దేశం కోసం న్యాయం కోసం ఎప్పటికీ తలవంచకుండా. పక్షపాతం లేకుండా సేవ చేయడానికి మన హృదయాలతో. ప్రయాణం చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్. జందార్. ప్రకాష్. కానిస్టేబుల్ రఘు. రైటర్ కిషోర్ నవీన్. హెూంగార్డ్ కిషన్. హెూంగార్డ్ తిరుపతి . కిరణ్ గౌడ్. కానిస్టేబుల్ సిమ్రాన్ సిబ్బంది పాల్గొన్నారులు సిబ్బంది పాల్గొన్నారు

## రాణాకలాన్ గ్రామ శివారులో ఎలుగుబంటి సంచారం

ఎడపల్లి అక్టోబర్ 25(ప్రజాజ్యోతి)

ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామ శివారులో గత మూడు రోజులుగా ఎలుగుబంటి సంచరించడం గ్రామ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తుంది. గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్నటువంటి రైస్ మిల్లులో ఎలుగుబంటి తిరుగుతుందనే సమాచారంతో అటవీ శాఖ అధికారులు రాణాకలాన్ గ్రామ శివారులో గస్తీ ఏర్పాటు చేశారు. రైస్ మిల్ నిర్వహకులతో పాటు, అలీసాగర్ ఫీల్టర్ బెడ్ దగ్గర పనిచేసే కార్మికుల ను ఎలుగుబంటి జాడ కోసం ఆరా తీశారు.



సబందిత ఆటవిశాఖ అధికారులు శుక్రవారం రాత్రి శనివారం అడవి ప్రాంతంలో గస్తీ చేపట్టారు. అడవి ప్రాంతంలో రెండు ఎలుగుబంట్లు ఉన్నట్టు ఒకటి పిల్లల తల్లి మరొకటి ఒంటరిగా తిరుగుతుందని అటవీశాఖ అధికారులు అక్కడి నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అఫీసర్ ప్రతాఫ్, బీట్ అధికారులు నవీన్,ప్రవీన్, గ్రామస్థుడు సూర కిరణ్ ఇతర సిబ్బంది ఉన్నారు.



## సీసీ రోడ్ల పనులకు ప్రారంభోత్సవం

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 25

బీబీపేట మండల కేంద్రంలో గల యాడారం గ్రామంలో పెద్దమ్మ ఆలయం వద్ద సి సి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం బీజేపీ బీబీపేట మండల ఇంచార్జి లక్ష్మా రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఎన్నికల హామీ మేరకు తన స్వంత నిధులతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు లక్ష్మా రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల ఇంచార్జి లక్ష్మా రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు అల్లం ప్రవీణ్, మరియు మండల కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## డైరెక్టర్ల వేటుపై విచారణ చేపట్టాలి

### -డీసీవోకు వినతి పత్రం అందజేసిన డైరెక్టర్లు

నాగిరెడ్డిపేట్,అక్టోబర్25(ప్రజాజ్యోతి):


తాండూర్ - కిచ్చన్నపేట్ సొసైటీలో డైరెక్టర్ల అనర్హత వేటుపై విచారణ జరిపించాలని సభ్యత్వం కోల్పోయిన డైరెక్టర్లు శనివారం కామారెడ్డి జిల్లా డీసీవో కార్యాలయంలో డీసీవో రాంమోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాము సొసైటీలో ఎలాంటి అప్పులు లేనప్పటికీ ముందస్తు సమాచారం అందించకుండా తమ డైరెక్టర్ల పదవిని రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,దీనిపై విచారణ జరిపించాలని వారు కోరారు.జలాల్ పూర్ గ్రామా ప్రజలకు పర్టిలైజర్ కి సంబందించి నా పేరున ఇప్పించి సొసైటీకు అప్పు ఉన్నానని,గతంలోనే డబ్బులు సంఘానికి చెల్లించిన నా డైరెక్టర్ పదవిని పునరుద్దరించకుండా తొలిగించారని దీనిపై కూడా విచారణ చేపట్టాలని డైరెక్టర్ సిద్దిరాం రెడ్డి కోరారు.సొసైటీలో ఎలాంటి రుణం తీసుకోకున్న రుణ బకాయి ఉందని నా సభ్యత్వాన్ని తొలిగించారని జప్తి జానకంపల్లి డైరెక్టర్ మిద్దె బాబురావు తెలిపారు.డైరెక్టర్ల రద్దుపై విచారణ జరిపించి తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డీసీవోకు డైరెక్టర్లు కోరారు.



## స్వామి వారి జాతర

కమ్మర్ పల్లి అక్టోబర్ 25,ప్రజా జ్యోతి.

కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామము లో శనివారం రోజు న కార్తీక మాసం పుట్ట చవితి సందర్భంగా మొదటి రోజు పుట్ట బంగారం తీసుక వచ్చి 121 మంది శివ దీక్ష స్వాములు మల ధరణ చేశారు. ఆకాండ దీపారాధన, పుణ్య వచనం, పంచ సూక్త హెూమం, రుద్ర హెూమం, చేశారు. హంస వాహనం మీద స్వామి వారిని ఊరేగింపు గా కొండ మీద వున్నా దేవాలయం తీసుక వెల్లరు. ఇలా ఐదు రోజుల పూజలు వుంటాయని ఆర్చకులు గంగ ప్రసాద్ భువన దీక్షితులు తెలిపారు. మూడవ రోజు రథం ఉృవం, అన్న ప్రసాదం, . నాగవేలి, పుష్పయాగం, చివరి ఐదవ రోజున మాలవిరమణ, దీక్ష విరమణ ఉంటదని అన్నారు.శనివారం నుండి బుధవారం వరకు పూజ కార్యక్రమం లు వుంటాయని వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గనాలని అర్చకులు గంగ ప్రసాద్ కోరారు.



## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఎనిమిది డివిజన్లకు ఇన్‌చార్జిగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి నియామకం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 25 (ప్రజా జ్యోతి)
హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో శనివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని జూబ్లీహిల్స్ పరిధిలోని ఎనిమిది డివిజన్లకు ఇన్‌చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని విశ్వసిస్తున్నాను అని అన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తాం, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తాం, నాకు కేటాయించిన 8 డివిజన్లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరుతానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డివిజన్ ఇన్‌చార్జీలు, డివిజన్ అధ్యక్షులు, బూత్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని బి.ఎడ్., బి. పి.ఎడ్ పరీక్షల రివాల్యుయేషన్ తేదీ ప్రకటన

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 25 (ప్రజా జ్యోతి)
డిచ్పల్లి తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని 2021 బ్యాచ్ బి. ఎడ్ మరియు బి. పి. ఎడ్ . ఒకటవ,రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ మరియు ఆరవ సెమిస్టర్ రెగ్యులర్/బ్యాక్లాగ్ థియరీ పరీక్షల ఫలితాల పునర్మూల్యాంకనం కొరకు దరఖాస్తు పత్రాలను 03-11-2025 వరకు సమర్పించాలని కంట్రోలర్ ఆచార్యకే సంపత్ కుమార్ తెలిపారు. పునర్ మూల్యాంకనం ఫీజు ఒక్కొక్క పేపర్ కి 500 రూపాయలతో పాటుగా25 రూపాయలు చెల్లించి దరఖాస్తు పత్రాలను పొందాలని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కె.సంపత్ కుమార్ తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందన్నారు.



## ధర్పల్లి మండల బంజారా సేవా సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 25 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ ధర్పల్లి మండల కేంద్రంలోని గుడి తండాలోని జగదాంబ ఆలయం వద్ద నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బాబూరామ్ నాయక్, గౌరవ అధ్యక్షులు భూక్యా చంద్రు నాయక్, యువజన అధ్యక్షులు దారావత్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం తాండాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్బరి లు పెద్దమనుషులు అందరూ వచ్చి ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ధర్పల్లి మండల అధ్యక్షునిగా మంగిత్య నాయక్, జనరల్ సెక్రెటరీ లొడియా శ్రీనివాస్ నాయక్, యూత్ అధ్యక్షులుగా బాదావత్ రవి కుమార్ నాయక్యూత్ జనరల్ సెక్రెటరీగా మలావత్ లాల్ సింగ్ కోశాధికారిగా బాణావత్ మంగులాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే బాదావత్ సేవాలాల్ నాయకును జిల్లా ఉపాధ్యక్షుడిగా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులకు సాల్వకప్పి సన్మానించారు అనంతరం బంజారా సోదరులు మాట్లాడుతూ.. కార్యవర్గ కమిటీకి అందదండగా జిల్లా బంజారా సేవా సంఘం అండదండగా ఉంటుందని, బంజారాలకు ఏ సమస్యలు వచ్చినా తక్షణమే స్పందించి సమస్యను నెరవేరుస్తామని కేవలం మూడు పర్సెంట్ ఉన్నటువంటి గోండులను కొన్ని రాజకీయ పార్టీలు ఉసిగొలిపి లంబాడీలను తీసివేయాలని ఒక దురుద్దేశంతో మాపై ఉసిగొల్పడం జరుగుతుంది. దానిని ఎంతకైనా తిప్పి కొట్టడానికి మేము రెడీగా ఉన్నాం మేము ఏడు పర్సెంట్ ఉన్నామని వాళ్లకు ఏమైనా అన్యాయం జరుగుతే ఇది కావాలని కోరుకోవాలి తప్ప దానిని మంత్రివర్యులు సీతక్క ప్రోత్సహిస్తున్నారని మాకు అనుమానం ఉందని, దయచేసి ఈ విషయంలో మన బంజరులందరూ ఎప్పటికీ ఎప్పుడు కూడా ఈ సోషల్ మీడియాలో స్పందించి మనం నిరసన తెలుపవలసిన అవసరం ఉన్నది మన సంస్కృతి కాపాడుకొని మనం సమాజ స్థాపనకు సమాజానికి కాపాడుకోవడానికి ముందు ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బంజారా సోదరులు పాల్గొన్నారు.

## బైక్ యాక్సిడెంట్ తో చికిత్స పొందుతూ మృతి

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 25 (ప్రజా జ్యోతి)
జక్రాన్ పల్లి మండలం అర్గుల్ గ్రామానికి చెందిన ఆరేళ్ల కాశీరాం (60) వ్యవసాయ కూలీ బైక్ యాక్సిడెంట్ లో గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. జక్రాన్ పల్లి ఎస్ఐ ఎండి మాలిక్ అందించిన వివరాల ప్రకారం అర్గుల్ గ్రామానికి చెందిన ఆరేళ్ల కాశీరాం ఇంటిదగ్గర భోజనం చేసి గ్రామ శివారుణ ఉన్న హెచ్ పి పెట్రోల్ బంక్ వరకు వాకింగ్ వెళ్లేస్తానని చెప్పి ఇంట్లో నుండి బయలుదేరాడుకొద్దిసేపటికి దాదాపు 10 గంటల 20 నిమిషాలకు అర్గుల్ గ్రామం నుండి జక్రాన్ పల్లి గ్రామం వైపు వెళుతున్న బజాజ్ పల్సర్ బైకు అతివేగంగా అజాగ్రత్తగా నడపకుంటూ వచ్చి ఆరేళ్ల కాశీరాంకు టక్కరి ఇవ్వగా రోడ్డు మీద పడి తలకు, ఎడమ భుజం, ఎడమ కాలికి గాయాలైనాయి. విషయం తెలుసుకున్న కుటుంబీకులు సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ11: 30 నిమిషాలకు మరణించాడని మృతుని కుమారుడైన ఆరేళ్ల మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఎండి మాలిక్ తెలిపారు.



## డిచ్పల్లి లో పోలీసుల బైక్ ర్యాలీ

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 25 (ప్రజా జ్యోతి)
నిజామాబాదు రూరల్ డిచ్పల్లి సీఐ వినోద్ రెడ్డి, ఎస్సై షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా డిచ్పల్లి నుండి నడిపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించామని సీఐ వినోద్ రెడ్డి, ఎస్సై షరీఫ్ తెలిపారు. బైక్ ర్యాలీ అనంతరం వారు మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారు చేసిన సేవలు ఎంతో అద్భుతమని కొనియాడారు. ఈ దేశం కోసం న్యాయం కోసం ఎప్పటికీ తలవంచకుండా పక్షపాతం లేకుండా సేవ చేయడానికి మంచి హృదయాలతో ప్రమాణం చేద్దామని పేర్కొన్నారు. ఎందరో పోలీస్ సిబ్బంది భద్రత పరంగా కాపాడడానికి నక్సలైట్లు, మతపరమైన విభజన శక్తుల వల్ల ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని వారిని జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వినోద్ రెడ్డి, ఎస్సై షరీఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే.

ఎడపల్లి అక్టోబర్ 25(ప్రజాజ్యోతి)
నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను బోధన్ శాసన సభ్యులు పొద్దుటూరి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్.వినయ్ కృష్ణారెడ్డి శనివారం అట్టహాసంగా ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే గృహ ప్రవేశాలు చేయించారు. తమ సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా లబ్ధిదారులు కూడా త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు. పేదలకు అన్ని సదుపాయాలతో కూడిన సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు అందిస్తోందని అన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తున్నామని, ఐ.కె.పి, మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు మంజూరు చేయిస్తున్నారని గుర్తు చేశారు. ఈ తోడ్పాటును అందిపుచ్చుకుని తన నియోజకవర్గంలోని జైతాపూర్ గ్రామంలో పది మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసుకున్నారని, మరో 60 ఇళ్లు స్లాబ్ దశలో ఉన్నాయని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. పేదల సొంతింటి కల సాకారం కావడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని హర్షం వెలిబుచ్చారు. కాగా, గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రానికి విద్యుత్ వసతి, మహిళా శక్తి భవనాలకు టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఎంపీడీఓ శంకర్, తహసీల్దార్ దత్తాద్రి, ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈర%శీ%టి లింగం, జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు, బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరతూరి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సూరిబాబు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఆయాశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



